REGD. NO. A. 40 — విడి ప్రతి 0-20 న. పై — శుక్రవారం 4-11-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 44



7 తేది షష్టిపూర్తి జరుపుకుంటున్న ఆచార్య రంగా

### కేంద్ర ఎన్నికల సంఘానికి

## అల్లూరి పోటీ విశేషాలు

రాయపూర్‌లో కేంద్రఎన్నికల సంఘానికి జరిగినఎన్నికలో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి 203 ఓట్లు రావడం అందరికీ —ముఖ్యంగా ఆంధ్రలోని యూనిటీఫ్రంటు నాయకులకు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారికి — ఆశ్చర్యం కల్గించి వుంటుంది.

అల్లూరికి మొదటిలెక్కింపులో 203 ఓట్లు; తర్వాతపోటీలో 151 ఓట్లు వచ్చాయి. ఇవి రెండూకూడా పశ్చిమబెంగాల్ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు అతుల్యఘోష్‌కంటే ఎక్కువ.

కేంద్రంలోకూడా ఈ ఎన్నికలో రెండు ముఠాలు ఏర్పడినవని, నందు ప్రభృతి అగ్రనాయకులు యిష్టపడు ఎన్నికైన వలెనన్నరని, అతుల్యఘోష్‌ను బలపరచారని; వారికి వ్యతిరేకంగా 'జింజర్ గ్రూపు'వారు, శ్రీ మొరార్జీ, ధేబర్ వగైరాలు అల్లూరిని బలపరచారని



తెలుస్తున్నది. అంటే అల్లూరి కాంగ్రెస్ హైకమాండు వ్యతిరేకఅభ్యర్థిగా పోటీచేశాడన్నమాట.

అల్లూరికి దక్షిణాదిరాష్ట్రాల ఓట్లు ఎక్కువ వచ్చినట్లు లేదు. ఆంధ్రనుండిపోయిన 24 మందిలో 16 మంది అల్లూరికి ఓటువేశారు. యూనిటీఫ్రంటువారు 8 మంది వారికివ్వలేదు. కామరాజ నాడారు, నిజలింగప్పగారలు అల్లూరిని బలపరచలేమని స్పష్టంగా చెప్పారట. కేరళ ఓట్లుకూడా వచ్చినట్లు లేదు. పోతే అల్లూరికి వచ్చినఓట్లలో ఎక్కువభాగం ఉత్తరాదిరాష్ట్రాలనుండే వచ్చాయట. ఆ రాష్ట్రాలలోవుండే రెండువర్గాలలో ఒకవర్గంవారు హైకమాండును బలపరిస్తే, మరొకవర్గం అదేగతుండానే అల్లూరిని బలపరచినట్లుంది. ముఖ్యంగా ఈ ఉత్తరప్రదేశ్‌కు సంబంధించి అట్లే జరిగినట్లుంది. సంపూర్ణానంద్ వర్గం అల్లూరికి ఓట్లిచ్చిందట. ఆప్రాంతానికి సంబంధించి ఒక చిత్రమైనసంఘటన జరిగినట్లు చెప్తున్నారు. ఇటీవల ఆరాష్ట్ర అధికారభాషా బిల్లును వ్యతిరేకంగా శాసనసభనుండి వాకౌట్ చేసిన మంత్రిని ... శ్రీ సంజీవరెడ్డిగారివద్దకు పంపి, వారిఅభిప్రాయాని కనుగుణంగా అల్లూరికి ఓటిచ్చావని చెప్పేసరికి, సంజీవరెడ్డి నివ్వెరపోయాడట.

ఎట్లయితేనేమి అల్లూరి పోటీవద్ద ఆపాటపాడి, కాంగ్రెస్‌లోని అతివాద, మితవాదవర్గాల, ముఠాల అవకాశాన్ని బాగా వినియోగించుకొని, స్వయంశక్తితో 203 ఓట్లు పొందడం గొప్పవిషయమేగదా!

—మా. రా. వి.

## ఆంధ్ర రాజకీయాల యథాస్థితి

### రాయపూర్‌లో వచ్చిన కొత్తమార్పేమీ లేదు

తాను తన రాజీనామాను యీనెలాఖరున జరుగు ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్యసమావేశానికి సమర్పిస్తానని శ్రీ నరోత్తమరెడ్డి; తాను రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షతను స్వీకరించుటకు సంసిద్ధుడనని శ్రీ పల్లంరాజు ప్రకటనలు జేశారు.

శ్రీ పల్లంరాజుగారి స్థానంలో శ్రీ నరోత్తమరెడ్డిని ఎన్నికసంఘంలోకి తీసుకొనుటకు రాయపూర్‌లో ఒప్పందం జరిగిందని మంత్రివర్గీయులు ప్రకటించగా; అది యదార్థంగాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఖండించారు.

దీనితో ఆంధ్రకాంగ్రెలోని వివాదాలు రాయపూర్‌కుముందు ఏ స్థితిలో వుండినవో, యిప్పుడు అదే దశలో వున్నవని తేలిపోయింది.

మంత్రివర్గం విషయంలో మార్పులు చేర్పుల స్వేచ్ఛ ముఖ్యమంత్రి దేవనిగూడా మంత్రివర్గీయులు వెలిబుచ్చారు.

రాయపూరులో అన్ని వివాదకర విషయాలు పరిష్కారమవుతవని, యిటు రాష్ట్ర కాంగ్రెసులో, అటుమంత్రివర్గంలోను సామరస్యం నెలకొంటుందని ఆశించబడింది. కాని అటువంటి దేమీజరుగలేదు.

నరోత్తమరెడ్డి రాజీనామా యివ్వకుండా కాలయాపన చేస్తున్నాడని యూనిటీఫ్రంటు వారు రాయపూర్‌లో శ్రీ ధేబర్, నాడార్ ప్రభృతులకు పిర్యాదుచేశారట. దానిపైవారు యిరువర్గాల వారిని కలిపి మాట్లాడారట. నరోత్తమరెడ్డి రాజీనామా, ఆయన స్థానంలో పల్లంరాజుగారి ఏకగ్రీవ ఎన్నికతప్ప ఆ చర్చలో యితర విషయాలేమీరాలేదని అంటున్నారు.

యూనిటీఫ్రంటు నాయకులు ప్రత్యేకంగా శ్రీ గోవిందవల్లభపంత్‌ను కలుసుకొని, సంజీవయ్య—సత్యనారాయణరాజు గారలు పూర్తిగా ముఠాతత్వంతో వ్యవహరిస్తున్నారని, పరిపాలనలోకూడా యాంత్రికంలోనే పూర్తిగా కలిసిచేస్తున్నారని సోదాహరణంగా

వివరించి, వారివైఖరి మారకుంటే ఫ్రంటు కార్యకలాపాలు శాసనసభ కాంగ్రెస్ పార్టీకి కూడా విస్తరింపచేయవలసి వస్తుందని స్పష్టం చేసినట్లు, ఆ పత్రికానాయకులలోకరు మా ప్రతినిధితో చెప్పారు.

శ్రీ నరోత్తమరెడ్డి రాజీనామా విషయమై పట్టుబట్టుకుంటే, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికి, ఆ వర్గంలో తను యిష్టప్రకారం మరొకరికి మంత్రిత్వాలిచ్చుటకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తన సంసిద్ధతను ప్రాతిపూర్వకంగా తెలియజేశాడని; కాని నరోత్తమరెడ్డి రాజీనామాపై

—కొరవ 7-వ పేజీలో

నిర్మల

ప్లాంటేషన్ ★ కాఫీపొడి

స్పెషల్ ★ వక్కపొడి

.. అన్ని షాపులలో దొరుకును ..

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

గ్రాము : నిర్మల ఫోను : 220

## హైదరాబాదు లేఖ

# కృష్ణ-గోదావరిజలాల వివాదం

### రిటైర్ అయిన మన ఇంజనీర్లు పరరాష్ట్రాలలో ఉద్యోగులు గావడమే కారణమా?

కృష్ణా గోదావరి నదీజలాల పంపకం విషయంలో మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారం, పెరుగుతున్న గగ్గోలు చూస్తే డాక్టర్ గోవెల్ల వంటివాళ్లు భారత దేశంలో చాలామంది వున్నారని భావించ వలసివుంటుంది.

మహారాష్ట్ర ప్రభుత్వానికి కావలసింది, విద్యుచ్ఛక్తి వుత్పాదనకోసం కోయనా ప్రాజెక్టు క్రింద ఆదివరకు యిచ్చిన నీరును ద్విగుణీకృతం చేయడం, దీనితోపాటు మరి కొంతనీరుకూడా లభిస్తే కొంత నీటిపారుదల కోసం వినియోగించుకోవడం. మైసూరు రాష్ట్రంలో మలప్రభా ప్రాజెక్టుక్రింద 1951 నాటి ఒడంబడికకు మించిన నీరునే వినియోగించే యత్నం చేస్తున్నారు. బీదర్, గుల్బర్గా, రాయచూరుజిల్లాలలోనీటిపారుదలసౌకర్యాల కోసం కృష్ణనీరును, లభ్యంచేసుకోవాలని కూడా వారు వాంఛిస్తున్నారు.

ఇంతియాత్రంతో అంటే 1951 ఒడంబడిక రద్దయి, మైసూరుకు కృష్ణనీరులో అధిక భాగం లభ్యమైనంతమాత్రాన నీరు కొత్త ప్రాజెక్టులను తమప్రాంతంలో కట్టుకోనగలుగు తారనికాదు. అలా కట్టడం చాలా ఖర్చుతో కూడుకున్నదని, అందువల్ల ప్రయోజనం అంతగావుండదని ఇంజనీర్ల అభిప్రాయం. కాని ఆంధ్ర ప్రాజెక్టులను ఆపుచేయాలని గోల పెడితే, తుంగభద్ర నీరులో తమ వాటా హెచ్చుకావచ్చును. శ్రీశైలం జలవిద్యుత్తులోకూడా భాగం లభించవచ్చునని ఆశ.

అసలు మైసూరు రాష్ట్రంవారికి కొన్ని అలవాట్లు వున్నాయట. ఇతరరాష్ట్రాలతో తగాదాలు వచ్చినప్పుడు, లోకమంతా మునిగి పోతున్నట్టుగా గోలపెట్టడం, తరువాత అంతర్రాష్ట్ర సమావేశంలో పాల్గొనడం, జరిగిన నిర్ణయాలను అంగీకరించడం, తరువాత ఒడంబడికకు సమ్మతిస్తూ ఉత్తరం వంపక పోవడం. ఆదివరకు మద్రాసుతో 1935లో తుంగభద్ర నీరుపై జరిగిన ఒడంబడికకు కాని, కావేరీ నీటివిషయమై జరిగిన ఒప్పందాల సందర్భంలోకూడా ఇలాగే జరిగిందని అనుభవజ్ఞులైన ఇంజనీర్లు చెబుతున్నారు.

ఢిల్లీనుంచి చేరుతున్న సమాచారంబట్టి చూస్తే, కృష్ణా గోదావరిపై ఏఏరాష్ట్రంలో ఏఏప్రాజెక్టులు నిర్మాణంచేయడానికి వీలవుతుందో, అసలు ఈ నదుల్లోవున్న జలాలు ఎన్నో తెలుసుకోటందుకు భారత ప్రభుత్వమే స్వయంగా ఒక సాంకేతిక నిపుణుల సంఘాన్ని ఏర్పాటుచేస్తుందని తెలుస్తున్నది. ఇలాంటి సూచనకు ఢిల్లీసమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధి అల్లూరి సత్యనారాయణ రాజుగారు అంగీకరించక పోయినప్పటికీ, భారతప్రభుత్వం పూనుకొని ఒక సంఘాన్ని వేసినట్లయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంఘ కార్యకలాపాల్లో పూర్తిగా సహకరించడానికి సంసిద్ధంగా వున్నదని తెలుస్తున్నది. నిజానికి పూర్వపు బొంబాయి, మద్రాసు, మైసూరు, హైదరాబాదు ప్రభుత్వాలు, ఈ ఉభయనదులపై తయారుచేసిన ప్రాజెక్టు రిపోర్టులను కేంద్ర జలవిద్యుత్ కమిషన్, ప్లానింగ్ కమిషన్ వారి సాంకేతిక సంఘం పరిశీలనచేసి, నదుల్లోవున్న నీరును గమనించి, ఆ నీరు సద్వినియోగం జరగడానికి వీలుగా ఆయా ప్రాజెక్టులకోసమని, పై రాష్ట్రాలమధ్య 1951 లో జలాలపంపిణీ జరిగింది. మరోకసారి ఇలాంటి పరిశీలన జరిగితే సిద్ధాంతరీత్యా అభ్యంతరం చూపవలసిందేమీ లేదు, కాని 1951 లో జరిగిన పంపిణీననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టి కడుతున్న, కట్టబోతున్న ప్రాజెక్టులకు ఈ పునఃపరిశీలన ఆటంకం కలిగించకూడదు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు హామీలను కోరడం అవసరం. ఏ పరిస్థితుల్లోను నాగార్జునసాగరం (రెండవదశతో సహా), శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు దెబ్బతినకుండా చూడాలి. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తప్పనిసరిగా సాధించవలసిన బాధ్యత.

ఈ నీటి జలాల విషయంలో గమనించతగ్గ అంశమొకటి వుంది. ఒక రాష్ట్రంలో రిటైరైన ప్రధాన ఇంజనీరును మరొక రాష్ట్రం వుద్యోగం యిచ్చి ఉపయోగించుకోవడం జరుగుతున్నది. సాంకేతిక ప్రతిభావంతుల కొరత వున్న ఇండియాలాంటి దేశంలో ఇలా చేయడం అవసరమేకాని ఇందువల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. హైదరాబాదు రాష్ట్రం విభజన జరిగినప్పుడు అక్కడు చీఫ్ఇంజనీరుగా వున్న ఒక మహాశయుడికి ఏ కారణంగానైనా హైదరాబాదులోనే వుండాలనే తలంపు కలిగింది. ఆయన కర్నాటకుడు అయినందున ఆంధ్రప్రభుత్వం ఆయన్ను తమకక్కరలేదని గట్టిగా చెప్పింది. తప్పనిసరిగా మైసూరుకు వెళ్లవలసి వచ్చినందుకు కసిగా ఆయనపోతూ తుంగభద్ర, రాజోలిబండ ప్రాజెక్టులకు సంబంధించిన కాగితాలన్నీ వెంటతీసికెళ్లాడు. ఇందువల్ల ఈ ప్రాజెక్టులవల్ల తెలంగాణా

—కొరకు 10-వ పేజీలో



కాంగ్రెస్ అధ్యక్షుని అగౌరవపరుస్తూ తాను మాట్లాడలేదని శ్రీ అల్లూరు సత్యనారాయణ రాజు శ్రీ సంజీవరెడ్డికి: ముఖ్యమంత్రిమీద తమకు విశ్వాసమున్నదని శ్రీ సంజీవయ్యకు శ్రీ బ్రహ్మానందరెడ్డి లేఖలువ్రాశారనే దినపత్రికల వార్తపై మా వ్యంగ్య చిత్రకారునివ్యాఖ్య.




# మెట్రిక్ పద్ధతి

## కస్టమ్స్

### మరియు

## సెంట్రల్ ఎక్సయిజులలో



1960 అక్టోబరు 1 తేదినుండి కస్టమ్సు మరియు సెంట్రల్ ఎక్సయిజులలో మెట్రిక్ పద్ధతి తూనికలు - కొలతలు అమలులోనికి వచ్చాయి. ఆ ప్రకారమే సుంకాలరేట్లు మెట్రిక్ పద్ధతి ననుసరించి యిప్పుడు లెక్కింపబడుచున్నవి. రేట్లు అన్నియు గూడ అచరణ సాధ్యమైనంత సాన్నిహిత్యంగా మెట్రిక్ యూనిట్లలోకి మార్చబడినవి.

## మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకే పద్ధతి — ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది

DA-60/390

# ఇదీ లోకవృత్తం

లోకసంచారి

## సమితిని ధ్వంసంజేయడం ప్రపంచానికి కీడు
## కాంగో ఉదంతం నేర్పుతున్న రెండు పాఠాలు
## అల్జీరియా సమస్య త్వరలో పరిష్కారంగావచ్చు
## క్యూబా రక్తి: చప్పగావున్న అమెరికా ఎన్నికలు

ఐక్యరాజ్య సమితి జయంతి పక్షోత్సవ మంతటా గతవారం జరిగింది. ఈ సంస్థపుట్టి 15 సంవత్సరాలైనది. రెండు ప్రపంచ మహా సంగ్రామాలవలన భీతిజెందిన జనం 'ఇక యుద్ధం రాకూడదు' అనే సంకల్పశుద్ధితో యీ సంస్థను సృష్టించారు. కాని మళ్ళీ ఒక యుద్ధం రావడానికి కావలసిన ప్రయత్నం పరిపూర్ణంగా దరిమిలాన జరిగింది. ఈశ్వరకృప వలన, అట్టి పూర్ణప్రయత్న ఫలితంగా వచ్చే యుద్ధంవచ్చే వీలు లేకుండా పోతున్నది. ఈసారి యుద్ధం వస్తే సర్వనాశన మేగనక యుద్ధం రావడంలేదు. యుద్ధంరాకున్నా, ద్వేషాలు ఎక్కువగానే వున్నవిగనక తగాదాలకేమీ కొదువలేకున్నది. అందువలన తగాదాలాడుకుంటూ రాజ్యాలు సహజీవనం చేస్తున్నవి.

ఐక్యరాజ్యసమితిలోకి సైతం ఈ కలహాలన్నీ ఈడ్చుకరాబడుతున్నవి. సమితికి బాధ్యతలెక్కువ. వాటిని నిర్వహించడానికి ద్రవ్యం కావలెను. చందాలద్వారా దానిని ప్రోగుచేయబోతే చందాలు వేసినవారు సరిగా ఇవ్వడంలేదు. కొన్ని దేశాల సభ్యత్వం పైసలే బాకీలోవున్నది. గోరుచుట్టుపై రోకలిపోటన్నట్లు కాంగో గడబిడ వచ్చిపడింది. సమితి అందులో ప్రవేశించకపోతే, మన సామెత అన్నట్లు, పెంట్రం ఆఫ్రికాలోనే పెద్దగందరగోళం జరిగి, కడకు ప్రాపంచికమైన అల్లకల్లోలం పుట్టేది. సమితిజోక్యం సకాలంలో శాంతిని కాపాడింది. కాని, సమితి నిర్వాహకులను అటునుంచీ, ఇటునుంచీ నిందించే వారే ఎక్కువగా కన్పిస్తున్నారు గాని, మెచ్చేవారు కన్పించడంలేదు.

ఎవరిమీద ఎవరికి ఎన్ని కోపాలున్నా, సమితిని ధ్వంసంచేయడానికి గానీ, సమితి కార్యాన్ని మరింత క్లిష్టంచేసేటట్లు దాని అంగనిర్మాణాన్ని మార్చడంగానీ ప్రపంచానికి కీడేగాని మేలుగాదు.

• • •

మున్నాళ్ళ ముచ్చటగా అయితే, ఇప్పుడు ఆఫ్రికా ప్రతిష్ఠ కాపాడ్తూనూ సమితి నిర్వాహకులను తిడుతున్నారు. క్రిందపడినా పైచేయి తనదేనని మొబుటొతో అంటున్నాడు. కాంగో నాయకుల విట్లన్నీ సమితి చేతుల దీవెనలు. ప్రస్తుతం కాంగోలో సోంబేతో సహా అంతా సమితి కార్యకర్తలను దూషించేవారు. లుముంబాకు చేరగలిగితే సమితి ఆశ్రయంలో వున్నాడుగనుక తక్కువలంగా ఆయన నోటికి తాళంవేసుకున్నాడు. సమితి కాంగోలో శాంతిభద్రతలను కాపాడి, పరి

—కొరవ 11-వ పేజీలో

## గజపతినాయుడుకు జీవిత ఖైదు!

అగ్నిసాక్షిగా తాను వివాహమాడిన భార్య, ఎనిమిదిమంది బిడ్డలతల్లి, 45 సంవత్సరాల వయస్కురాలు అయిన కమలమ్మను బుద్ధిపూర్వకంగానే దివాల్యాయుతో కాల్చి చంపాడని అభిప్రాయ పడుతూ, విజయవాడ విద్యుచ్ఛక్తిశాఖ సూపరింటెండింగు ఇంజనీరుగా వుండిన శ్రీ గజపతిరావునాయుడికి, హైకోర్టు డివిజను బెంచి యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ తీర్పుచెప్పింది.

గజపతిరావునాయుడు తన భార్య కమలమ్మను 1959 ఆగస్టు 10 తేదీ రివాల్వరుతో కాల్చిచంపాడని అభియోగం. కృష్ణా జిల్లా సెషన్సుజడ్జి కేసు త్రోసివేయగా, అప్పీలుపై హైకోర్టు యీ శిక్ష విధించింది.


మెడ్రాస్ మోటార్ అండ్ జనరల్

ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

వారితో భీమా చేసినప్పుడు అన్ని

క్లెయిములు త్వరగా తీర్చబడును

మీ ఆస్తులు, వస్తువులు అమూల్యమైనవి. వాటిని మెడ్రాస్ మోటార్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారితో అగ్ని - దేశీయ సముద్ర ప్రమాదములనుండి రక్షణకు భీమా చేయండి.

TVS

మెడ్రాస్ మోటార్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

(టి.వి.యస్. వారి సంస్థ)

హెడ్ ఆఫీసు : 52, పీటర్స్ రోడ్డు - రాయపేట, మద్రాసు—14.

బ్రాంచిఆఫీసు : 17/62, ట్రంకురోడ్డు - నెల్లూరు.


# ఇతర జిల్లాలు

## ఆంధ్రప్రదేశ్‌కు ఒకే రోజు రెండు పండుగలు

ఆంధ్రకు ఈ వారంలో ఒకేరోజు రెండు పండుగలువచ్చాయి. నవంబరు 1 ఆ సుదినం. ఆంధ్రప్రదేశ్ అవతరించిన ఆరోజు. దేశంలోనంతా పంచాయతీరాజ్యం ప్రకటన మంగా అమలు జరిగింది ఆ దినం. అందువల్ల రాష్ట్రచరిత్రలో నవంబరు 1 విశిష్టతగలదినం. 1 తేది రాష్ట్రమంతటా, ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంకంటే, పంచాయతీ రాజ్య వార్షికోత్సవమే ప్రాధాన్యం వహించింది. ఆనాడు రాష్ట్రమంతా అల్లుకొనివున్న సమితులు, పరిషత్తులు పంచాయతీ రాజ్యదినోత్సవాన్ని దీపావళి పండుగగా జరిపాయి; ఆరోజు ప్రత్యేకంగా క్రొత్త అభివృద్ధి కార్యాలకు ప్రారంభోత్సవం జరిగింది. దేశనాయకుల సందేశాలు, రాష్ట్ర మంత్రుల ప్రసంగాలు, స్థానిక నాయకుల వుపన్యాసాలతో రాష్ట్రం ప్రతిధ్వనించిపోయింది, పత్రికలు నిండిపోయినవి.

• • •

ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగి నాలుగేళ్లు నిండింది. ప్రత్యేక రాష్ట్రవాంఛ సాఫల్యంచెంది ఏడేళ్లు పూర్తి అయినవి. ఈ కాలంలో రాష్ట్రం బహుముఖంగా అభివృద్ధి వైపు పురోగమిస్తున్నది. దేశంలో తనవ్యక్తిత్వాన్ని నిలబెట్టుకొనుటకు, తనరాష్ట్ర అభివృద్ధికి యీ ప్రత్యేకరాష్ట్రం ఎంతో తోడ్పడుతున్నది. భాషారాష్ట్రవాంఛ లోపకారిగాని, దేశసమైక్యతకు భంగకారిగాని కాదని ఆంధ్రరాష్ట్రం రుజువుచేసింది. అభివృద్ధి కార్యాలలో పురోభివృద్ధి వున్నట్లే సమైక్యత విషయంలోగూడా అభివృద్ధి వుండడం ఒక్కటే యీ సంతోష సమయంలో విచారించవలసిన విషయము. సమైక్యతతో, సహృదయతతో, భక్తితో ఆంధ్ర ఆదర్శ రాష్ట్రం కాగలిగినప్పుడే నవంబరు 1 ఆంధ్రులకు పర్వదినం.

• • •

పంచాయతీరాజ్యం ఆదర్శప్రాయమైనదే. ఈరంగంలో ముందడుగు వేసినందుకు ఆంధ్ర ప్రభుత్వం గర్వపడవలసిందే. కాని పంచాయతీపద్ధతికి తగినట్లు మనగ్రామాలు, ప్రజలు గూడా అభివృద్ధికాలేదు. కక్షలు, ద్వేషాలు, స్వార్థాలు, పంతులు ఇంకా ప్రజాజీవితంలో ప్రాధాన్యం వహిస్తున్నాయి. సమితులు చక్కగాపనిచేస్తే సర్వోత్తమమైనవే. కాని చక్కగాపనిచేసే వాతావరణం యింకా నెలకొనలేదు. సమితిఎన్నికలు తన్నులాట కలుషితంచేశాయి. ఆ కలుషిత వాతావరణం సమితిపాలనలోగూడా ప్రతిబింబిస్తూ, అవి నిర్దేశిత కార్యక్రమాన్ని నిర్వహించలేకున్నవి. పదవి తమకోరకు, తమ ఆధిక్యం కొరకేగాని, గ్రామాభ్యుదయంకొరకు కాదనే అభిప్రాయం అధికారానికి వచ్చేవారిలో వుంటున్నది. విజ్ఞానంపెరిగి, ప్రజల మనస్తత్వాలలో మార్పువచ్చి, ప్రజాసేవాసక్తి రగిలేవరకు యిది విజయవంతం కాగలదని ఆశించలేము. అంతవరకు ఆదర్శాన్నివల్లిస్తూ, వేడుకలు చేసుకుంటుందాం.

• • •

శ్రీ పిడతల రంగారెడ్డిగారి ఆధ్వర్యంలో ప్రణాళికాశాఖ, సమాచారశాఖ రెండూ — పత్రికా సారథులదృష్టిలో మాత్రం — సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. రాష్ట్ర అభివృద్ధి పథకాలకూ, ప్రణాళికా కార్యక్రమాలకు విశేషమైన ప్రచారం శ్రీ రంగారెడ్డి మంత్రిత్వంవల్ల కలుగుతున్నది. రేడియో ప్రసంగాలు, పత్రికావ్యాసాలు, ప్రత్యేకానుబంధాలు విస్తారంగావున్నవి. భారతదేశంలో ప్రణాళికా ప్రచారానికి బహుమతి ఏర్పాటుచేస్తేట్లుంటే అది మన రంగారెడ్డిగారికే చెందవలసి వుంటుంది. ప్రణాళికకు విస్తృత ప్రచారం కల్గిస్తున్న శ్రీ రంగారెడ్డి, వారి సమాచారశాఖ అభినందనీయులు.

—కొరవ 12-వ పేజీలో




# శిస్తు రెమిషనిచ్చి, ఋణాల వసూళ్ల గడువు పొడిగించాలె!

—0—

## కావలితాలూకా పంచాయతీల సంఘ విజ్ఞప్తి

కావలితాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘ సమావేశం, గత 14. తేది శ్రీ బండి గోపాలరెడ్డిగారి అధ్యక్షతన కావలి పంచాయతీ కార్యాలయంలో జరిగి; కావలి తాలూకాలో క్షామం ఏర్పడినందున శిస్తురెమిషన్ యిప్పించి; శిస్తు బకాయీలు, వ్యవసాయ ఋణాల చెల్లింపు గడువును పొడిగించవలసిందని; రసాయనిక ఎరువుల పంపకం పంచాయతీలద్వారా జరుపవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు గావించబడినవి.

— పణ్ణా కృష్ణయ్య.

## వెంకటగిరి వీడ్కోలు

ప్రభుత్వ ట్రెయినింగ్ స్కూలు హెడ్మాస్టరు శ్రీ టి. అబ్దుల్ రహమాన్ గారు గుంటూరుకు బదిలీ కాబడిన సందర్భంలో, స్కూలు ఉపాధ్యాయ — విద్యార్థిబృందం, గత 23 తేది ఘనమైన వీడ్కోలు సన్మానం జరిపారు. సభకు అధ్యక్షతవహించిన శాసన సభ్యుడు శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డిగారు ప్రసంగిస్తూ, శ్రీ రహమాన్ గత రెండేళ్లలో స్కూలు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారే ఒక విద్యాశాఖ అని శ్లాఘించారు. ఉపాధ్యాయులతరఫుంగా శ్రీయుతులు సి. పుల్లయ్య, మాని కృష్ణారెడ్డి; విద్యార్థుల తరఫున శ్రీ బాల చెంగారెడ్డిగారలు మాట్లాడుతూ, రహమాన్ గారి సుగుణసంపద తమందరిని వారికి సన్నిహితులను చేసిందని, వారిబదిలీ విచారకరమైనదని, వారు యీ స్కూలులో చేసినలోటును క్రొత్త హెడ్మాస్టరు యువకుడు అయిన శ్రీ యం.వి. వెంకటరెడ్డిగారు తీర్చాలని నుడివిరి. శ్రీ అల్లం కృష్ణయ్య ప్రభృతులుకూడా మాట్లాడిరి. విద్యార్థులు శ్రీ రహమాన్ గారికి వీడ్కోలు పత్రిమునిచ్చిరి. కార్యదర్శి వందన సమర్పణంతో, వైజ్ఞానిక ప్రదర్శనాలతో కార్యక్రమం ముగిసింది.

—ఒ. వి.

## నాదెళ్లవారి ఖండ్రిగ ఫిర్యాదు

నాయుడుపేట భూమి తనఖా బ్యాంకు వారినిగూర్చి ఒక మెంబరు ఫిర్యాదు చేస్తున్నాడు. కట్టినడబ్బుకు గుమాస్తా పొరపాటుతో రసీదు చేరకుంటే చేరకపోయివుండవచ్చుగాని, డబ్బుమాత్రం జమ రాకుండా పోలేదని అంటారు తదధికార్లు.

అప్పుతీసుకునేటప్పుడుండే సంతోషం, శ్రద్ధ — సహజంగా — చెల్లించేటప్పుడు వుండదంటేకు. అది మీ ఒక్కరికి సంబంధించే గాదు, ప్రభుత్వంవద్ద అప్పుతీసుకునే వారందరి వైఖరి అట్లానే వుంటున్నది. వసూళ్లు చేయకుంటే అధికార్లకుమాట; మంచిగా, నెమ్మదిగా ఎన్నిసార్లడిగి గావనరాలు గాదు; అప్పుడు నిర్మొగమాటంగా, నిర్బంధపద్ధతులకు వారు దిగవలసివుంటుంది. అది మనకు దౌర్భాగ్యంగా తోస్తుంది. ప్రభుత్వంగాని, బ్యాంకులుగాని అప్పు వసూళ్లు వాయిదా వేసినప్పుడు, అధికార్లు నిర్బంధిస్తే అప్పుడు మనం ఆక్షేపించవచ్చు. కరువు కాటకాలయితే ప్రయత్నించి ప్రభుత్వంనుండి వాయిదా తెచ్చుకోవచ్చు. అంతేగాని మనకోరకుగా వారి ఉద్యోగాలకు భంగం తెచ్చుకోమనడం న్యాయంగా వుంటుందా?

నాదెండ్లవారి ఖండ్రిగ ఫిర్యాదీలుకూడా, బ్యాంకు ఉద్యోగుల కష్టసుఖాలను గమనించగలరని ఆశిస్తాము.

## చీకవోలు స్వతంత్రపార్టీ

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి గత 25 తేది చీకవోలు రాగా, గ్రామాభ్యుదయ సంఘంవారు వారికి పూలమాలలతో ఘనమైన స్వాగతమిచ్చి గ్రామ విషయములనుగూర్చి చెప్పుకొనిరి. పార్టీలు పెంచుకుంటే గ్రామాభ్యుదయం దెబ్బతింటుందని, కావున ఐకమత్యంతో వుండిన, అన్ని చక్కబడగలవని శ్రీ వెంకటకృష్ణారెడ్డిగారు హితవుచెప్పిరి. తదనంతరం తోకపల్లికిపోయి వారి సన్మానమునుకూడా స్వీకరించిరి. ఈ రెండు గ్రామములలో స్వతంత్రపార్టీకి స్థానమేర్పడినది.

—సి. పరసురామయ్య.

## కావలి కళాశాల

'లిటరరీఫోరం' ఆధ్వర్యాన కళాశాలలో 25 తేది ఐక్యరాజ్యసమితి దినోత్సవం జరి

—కొరవ 9-వ పేజీలో


## పండని తినగా పసికూనల ప్రాణాలంతీసన పాషాణం!

మైసూరు రాష్ట్రంలోని ఒక గ్రామంలో యిద్దరు పిల్లలు బడినుండి ఆతురతగా యింటికి తిరిగివస్తున్నారు- అమ్మనడిగి తినడానికి పెట్టించుకోవచ్చునని. ఇంటి సమీపానికి వచ్చేవరకు మంచి అరటిపండొకటి వీధిలో పడవేసి వున్నది. ఆ పిల్లలకు యికనేంకావాలి! సంతోషాతిశయంతో ఆ కదలీఫలాన్ని చెరిసగం తిన్నారు. ఇకనేముంది!—ఆ పసికందు లిరువురూ నూరేళ్లు పూర్తి చేసుకున్నారు!

ఒక ఇంట్లో మూషిక సంహారానికి పాషాణం అరటిపండులో పొదిపి పెట్టారు. కాని ఎలుకలు మాత్రం దానిని ముట్టుకోకుండా తెలివిగా తప్పించుకున్నాయి. ఆ ఇల్లాలు ఎలుకలు విసర్జించిన ఆ పాషాణ ఫలాన్ని వీధిలో పారవేసింది. అది యీ పసికందుల ప్రాణాలు తీసింది.

నవభారత నిర్మాతలు

విద్యావ్యాప్తికి అంకితమైన వ్యక్తి.



ప్రశంసనీయమైన సేవకు 1959లో జాతీయ బహుమతి పొందుతున్న వారిలో, మద్రాసు రాష్ట్రంలోని దక్షిణ ఆర్కాడు జిల్లా పర్కలపట్టి గ్రామ బోర్డు బేసిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ ఎ. అంబలవానన్ ఒకరు.

ముప్పది సంవత్సరాల శ్లాఘనీయమైన సేవా కాలంలో ఆయన ఎన్నో ఏకోపాధ్యాయ పాఠశాలలను బహుళోపాధ్యాయ పాఠశాలలుగా మార్చారు. స్థానికుల సహకారాన్ని పూర్తిగా చేసికొనే ఆయన ఈ విజయాన్ని సాధించగలిగారు.

విద్యావ్యాప్తికై తన జీవితాన్నే అంకితం చేసిన వీరు తన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనశాలను కూడా ఏర్పాటుచేశారు.

శ్రీ అంబలవానన్ వంటి ఉత్సాహవంతులే మన జాతి పురోభివృద్ధికి బలమైన పునాదులు వేస్తున్నారని చెప్పవచ్చును. ఇటువంటివారే నవభారత నిర్మాణానికి ఎంతో దోహదం చేస్తున్నారు.

ప్రణాళిక ద్వారానే
సంపద, శ్రేయస్సు

ప్రణాళిక కోసం కృషి చేయండి-
ప్రణాళిక కోసం పొదుపు చేయండి

DA 60/285

జమీన్ రైతు చందా

| | |
|---|---|
| 1 సంవత్సరమునకు | రూ. 10-0-0 |
| 6 నెలలకు | 5-0-0 |
| విడి ప్రతి | 0—20 |


## ★★ పల్లెలు ★★

(5వ పేజీ తరువ)

గించి. వరికి కళాశాల ఆంగ్లభాషా ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. మాధవరావుగారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో శ్రీయుతులు పిన్నంరాజు వెంకటసుబ్రహ్మణ్యశర్మ, పి. జనార్ధనమూర్తి, వై. హనుమంతరావు, అబ్దుల్ రజాక్, సుందరరావు, జే. రామకృష్ణమూర్తి, యం. నటరాజన్ గారలు ప్రసంగించారు. ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఒక్కొక్క భాషలో మాట్లాడడం వాటి ప్రత్యేకత. —కాకటూరు నాగరాజరావు.

## తాటిచెట్లపాలెం సంఘం

## పాదలకూరు సమితిలో....

## ఉదయగిరి రాయబారం

## తడ ఉపాధ్యాయ కేంద్రం

## రాపూరు ఉపాధ్యాయులు

## కొండపి సమితిలో కలెక్టరు

## పోట్లపూడి శ్రమదానం

## పొదలకూరు హైస్కూలు

## బండగానిపల్లె బావులు

పల్లె డీ బావులు త్రవ్వించక పోయినా, పూర్తి అయినట్లు వ్రాశారని తెలుస్తున్నది. అధికార్లు యిది విచారించి ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా చూడగోరుతాను.

—బికిరెడ్డి సుబ్బారెడ్డి.

## చిత్తూరు డి. ము. కోర్టులో

S. C. No. 435 of 1958.

E. P. No. 132 of 1960.

బి. లక్ష్మమ్మ ... —వాది.

రావిళ్ళ అయ్యప్పనాయుడు —ప్రతివాది.

యీ నెంబరులో ప్రతివాదియొక్క స్థావర సొత్తులను చిత్తూరు డి. ము. కోర్టు యెదుట 14-11-60 తేదిన పగలు 12 గంటలకు బహిరంగముగా యేలము జరుపబడును.

—జి. అచ్యుతనాయుడు,
వాది అడ్వొకేటు.


## పిటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతరక్త ప్రదరము - ఋతుశూలలు - ఋతుబద్ధము - నడుమునొప్పి - నిద్ర లేకుండుట - బలహీనము - మున్నగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి ...

6 ఔన్సుల సీసా రూ. 2-50

12 „ „ 4-50

సి. ఆర్. గోపాల్,

ట్రంకురోడ్డు—నెల్లూరు


## గుత్తి డి॥ ము॥ కోర్టులో

O. S. 215 of 57 E. P. 674 of 1959

జి. నాగిరెడ్డిగారిభార్య జి. లక్ష్మమ్మ—వాది.

(1) చిన్న మంకన్నగారి రామన్న కుమారుడు బోయ మంకన్న (2) ముస్తాకన్న - సాకిన్ - గుంతకల్లు, గుత్తి తా॥ —ప్రతివాదులు.

పై నెంబరులోని వాది 1-వ ప్రతివాది పైన డిక్రీ అమలు జరిపి 1-వ ప్రతివాదియొక్క షెడ్యూలు దాఖలా స్థావరాస్తులు వేలము నకు కోరియుంటున్నారు. వేలం వాయిదా 23-11-60 తేది పగలు 10 గంటలకు యేలము వేయబడును.

— షెడ్యూలు —

అనంతపురంజిల్లా గుంతకల్లు సబ్ డిస్ట్రిక్టులో చేరిన గుంతకల్లు గ్రామంలో 1-వ ప్రతివాది ...

—యం. సూర్యనారాయణ,
వాది అడ్వొకేటు.

## నెల్లూరు సబార్డినేట్ జడ్జికోర్టులో

S. C. S. No. 41 of 1960.

—జె. వెంకయ్యనాయుడు,
వాది అడ్వొకేటు.

# ఇతర జిల్లాలు

(మా విలేకరిచే)

## కృష్ణాగోదావరి జలాలు: కమ్యూనిస్టుల సమర్థన

కృష్ణా గోదావరి జలాల వివాదంలో, 1951 ఒడంబడికను తిరగతోడకూడదనే ఆంధ్ర ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తూ ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ తీర్మానించడం అభినందనీయం. ప్రాజెక్టుల నిర్మాణంలో వివాదం రాకుండా యితర రాష్ట్రాలలోని తెలుగుప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో కలపాలనికూడా కమ్యూనిస్టు కమిటీ తీర్మానించింది.

ఈ జలాల విషయంలో ఆంధ్ర ప్రభుత్వాన్ని సమర్థిస్తూ మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలం కూడా ఒక ప్రకటన చేశారు. అప్పటి కేంద్రమంత్రి, మహారాష్ట్రవాసులైన శ్రీ గాడ్గిల్ అధ్యక్షత వహించిన సమావేశంలో ఒడంబడిక జరిగి, 25 ఏండ్లపాటు దీనిని సవరించకూడదనే నిర్ణయానికి రాగా, యిప్పుడు తిరగదోడాలనడం కేవలం అక్రమమని శ్రీ భక్తవత్సలం చెబుతున్నారు. న్యాయమైన ఆంధ్రవాదాన్ని కేంద్రం మాత్రం ఎట్లా కాదంటుంది?

## కొసరాజు అమ్మయ్య దుర్మరణం

గుంటూరుజిల్లా నిడుబ్రోలు వాస్తవ్యుడు, స్వాతంత్ర్యోద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్ళిన దేశభక్తుడు, రంగాగారి దివ్యకోటిలోని వ్యక్తి, వక్త, రచయిత, కొద్దికాలంపాటు "జమీన్ రైతు" సంపాదకవర్గంలోకూడా పనిచేసిన శ్రీ కొసరాజు అమ్మయ్య, గత 27 తేది, ఆకస్మాత్తుగా దుర్మరణం పాలైనట్లు తెలుస్తున్నది. ఏదో కోర్టువివాదంలో వీరి మరణం సంభవించినట్లు అమ్మయ్యగారి భార్య పోలీసుకు రిపోర్టుచేసిందట.

అమ్మయ్యగారి అకాల ఆకస్మిక మరణానికి వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

## విద్యాదాత, విద్యాపోషకుడు శ్రీ బుచ్చినాయుడు

నిడుబ్రోలు కళాశాల దినోత్సవం, శ్రీ శంకరప్రసాదు గారి అనువాదితకావ్యం "అమరుక" కృతిసమర్పణోత్సవం, రాష్ట్ర దేవాలయాల కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య గారి అధ్యక్షతన వైభవంగా జరిగినవి.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గుర్రం వెంకట సుబ్బరామయ్యగారు కళాశాల స్థాపకులు శ్రీ పాములపాటి బుచ్చినాయుడు గారి త్యాగనిరతిని గూర్చి వుగ్గడించారు. రాజకీయవాదిగా వుండి, శ్రీ నాయుడుగారు, విద్యాదాతగా విద్యాపోషకుడుగా మారడం గొప్ప సాహసమని, ఇంతటి మహోత్కృష్టమైన దానంచేసిన బుచ్చినాయుడుగారికీర్తి శాశ్వతమైనదని శ్రీ పైడి లక్ష్మయ్య ప్రశంసిస్తూ మాట్లాడారు. కాకతాళీయంగా యీ సమావేశంలో పాల్గొన్న శ్రీ మద్దిరాల బలరామకృష్ణయ్య మాట్లాడుతూ, రాజకీయవాదిగా లక్షలు ఖర్చుపెట్టినా కలిగే గౌరవం ఏమీలేదని, ఆ తాలూకాలో ఒకే ఒక విద్యాలయాన్ని నిర్మించి శ్రీ బుచ్చినాయుడు చరితార్థులైనారని నుడివారు.

శ్రీ శంకరప్రసాద్ తన "అమరుక" కావ్యాన్ని నాయుడుగారికి అంకితమిచ్చి, అందులోని కొన్ని పద్యాలను చదివారు.

ఆ శీర్షికతో శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారు మాట్లాడుతూ శంకరప్రసాద్ రచన అనువాదంగా గాకుండా స్వతంత్ర రచనగా యీ కావ్యాన్ని శోభింపజేస్తున్నదని కృతికర్తను, కృతిపతిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

విద్యార్థులకు బహుమతి ప్రదానం, నాయుడుగారి సముచిత సమాధానం, శ్రీ సుబ్బరామయ్యగారి వందన సమర్పణం, వినోదప్రదర్శనాలుకూడా జరిగాయి.

## గుంటూరుకు క్రొత్తబ్లాకులు

గుంటూరుజిల్లాలో క్రొత్తగా మాచర్ల – రేపల్లె, కూచిపూడి, గురజాల – సమాజాభివృద్ధి కేంద్రాలు ప్రారంభించబడినవి.

వీటిలో కూచిపూడి బ్లాకుకేంద్రం ఎక్కడుండాలనే విషయంలో సభ్యులలో ఏకాభిప్రాయంలేదు. మెజారిటీ సభ్యులు తెనాలి కేంద్రంగా వుండాలని కోరుతున్నట్లు తెలుస్తున్నది.

## విజయవాడ వార్తలు

కేంద్ర పౌరవ్యవహారాల శాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు గుంటూరు పోతూ సదస్సు అనంతరం యిచ్చుటకొచ్చారు. వాణిజ్య మండలివారు శ్రీ జమ్మి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంత్రిగారికి సన్మానం జరిపారు; కమ్మలమగింపు, చెల్లింపులలోవున్న సాధకబాధకాలను విన్నవించుకున్నారు. మంత్రిగారు సమాజగోష్ఠిలో సమాధానం చెప్పారు.

* * *

మూడుమాసాలపాటు సింగపూర్, ఫ్రాన్సు, ఇటలీ, జకోస్లోవేకియా, కొలంబో, రష్యా, బ్రిటన్ వగైరా దేశాలు పర్యటించివచ్చిన నవయుగ ఫిలింస్ మేనేజరు శ్రీ కాట్రగడ్డ నరసయ్యకు వివిధ చిత్రప్రదర్శకశాలలు, సంఘాలు, వ్యక్తులు సన్మాన సత్కారాలు జరిపారు. ఇప్పటి మన చిత్రాలు కథలు ఇతర దేశాలవారికి నచ్చడంలేదని, తాండ్రపాపారాయుడువంటి వుత్తేజకరమైన గాథలను సెల్యులాయిడ్‌లో మలచితే మన చిత్రాలకు మంచి గిరాకీ వుంటుందని శ్రీ నరసయ్యగారు సన్మాన సందర్భంలో చెప్పారు.

* * *

కృష్ణాజిల్లా టీచర్సుగిల్డు సమావేశం విద్యాశాఖ డైరెక్టరు శ్రీ రామలాల్ అధ్యక్షతన జరిగింది. 1100 మంది సభ్యులకుగాను 400 మంది హాజరయ్యారు.

శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రాజా జెండా ఎగురవేసి సమావేశంలో వుపన్యసిస్తూ ఉపాధ్యాయులలో క్రమశిక్షణ రానిదే, విద్యార్థులలో రాదనిచెప్పారు. సభాధ్యక్షులు శ్రీ రామలాల్ కరువత్తు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిర్ణయించిన స్కేళ్ళు యిచ్చేవిషయం ఆలోచనలో వున్నదన్నారు. సభాప్రారంభకులు శ్రీ కాకాని వెంకటరత్నం తెలుగుపండితులకు గౌరవస్థానం లేదని, వారికి కనీసం 75 రూపాయలైనా జీతం యిచ్చి ఉపాధ్యాయులకు ఎక్కువ గౌరవం యివ్వాలని ఉద్ఘాటించారు. యస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. రామారావు, ప్రాంతీయ విద్యాశాఖాధికారి శ్రీ జి. గోపాలకృష్ణగారలుకూడా మాట్లాడారు. కార్యదర్శి శ్రీ కాంతారావు నివేదిక చదువగా, అధ్యక్షులు శ్రీ వి. పూర్ణచంద్రరావు వందన సమర్పణం చేశారు.

* * *

గత 27 తేది రాత్రి కాలువలో మునిగిపోతుండిన ఒక స్త్రీని, వి. వి. యం. హైస్కూలు సాహిత్యం విద్యార్థి 15 ఏండ్ల లక్ష్మణరావు, రక్షించిన సాహసగాథ అందరిని ఆశ్చర్యచకితులను చేసింది.

* * *

విజయవాడ టెలిఫోన్ ఎక్స్చేంజికి వచ్చిన ఒక యిన్సూర్డు పార్సిలును తెరువగా వస్తువుల బదులు అందులో ఇసుకవుండినదట. వస్తువుల ఖరీదు రూ 600 లట. సీల్సు కదల లేదు; ముద్రలు చెదరలేదు. అంతా కరిమింగిన వెలగపండైనది.

## కాళహస్తి ఛేర్మన్

కాళహస్తి మునిసిపల్ ఛేర్మన్‌గా శ్రీ జయరామరావు, వైస్ ఛేర్మన్‌గా శ్రీ ఎస్. ఎల్లకరెడ్డిగారలు ఎన్నికైనారు.


# పూర్తి చిరునామా- త్వరగా బట్వాడా

మీ వుత్తరాలలో అతి ముఖ్య భాగంగా మేము పరిగణించే చిరునామాను మీరు సంక్షిప్తంగా వ్రాసి వూరుకోవడంవల్ల, మేము ఏమీ తోచక అవస్థలో పడుతూ వుంటాము. చిరునామాను విపులంగా వ్రాయకపోవడంవల్ల మీ వుత్తరాలు "చాలా చాలా" దూరం వెళ్ళిపోతాయి!

మీ వుత్తరాలు నేరుగా గమ్యస్థానం చేరాలంటే చిరునామాను పూర్తిగాను, స్పష్టంగాను వ్రాయాలి.



మీకు ఇతోధికంగా సేవచేయడానికి మాతో సహకరించండి

తంతి - తపాలా శాఖ

DA 60/297


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipperajuvari Street, Nellore.